# RGUKT CET-21

పరీక్ష తేదీ : 26-09-2021

పరీక్ష సమయం : 11 AM - 1 PM

## <u>చేయవలసినవి:</u>

**అభ్యర్థులు :**

- అభ్యర్థులు వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలను ఒకరోజు ముందుగానే వారి తల్లిదండ్రులతో కానీ లేదా వారి బంధువులతో కానీ సందర్శించవలెను.
- విద్యార్థులు పరీక్ష రోజు హాల్ టికెట్ మరియు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను, మాస్కు మరియు శానిటైజర్ తీసుకొని పరీక్ష కేంద్రానికి రెండు గంటల ముందుగానే చేరుకుని కోవిడ్-19 నిబంధనలు పాటిస్తూ వారికి కేటాయించిన పరీక్ష హాలును సరిచూసుకొని పరీక్షా కేంద్రంలో వారి హాల్ టికెట్ నెంబర్ వ్రాసి ఉన్న బల్ల మీద కూర్చోవలెను.

- ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలూ, మొబైలు ఫోన్లు, కెమెరా ఉన్న పెన్‌లు మరియు ఎటువంటి మెటీరియల్‌ను పరీక్ష కేంద్రానికి తీసుకెళ్లకూడదు.
- పరీక్షా కేంద్రంలో ఇతర అభ్యర్థులతో మాట్లాడకూడదు.
- ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే సంబంధిత ఇన్విజిలేటరుకు గాని, చీఫ్ సూపరింటెండెంట్‌కు గాని లేదా డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌కు గాని తెలియజేయవలెను.

  <u>గమనిక :</u>

  1. అభ్యర్థులకు ఇవ్వబడిన ఓఎంఆర్ తమదో కాదో సరిచూసుకొని అందులో ఉన్న బుక్లెట్ కోడ్ మరియు తమకి ఇచ్చిన ప్రశ్నాపత్రం పైన ఉన్న బుక్‌లెట్ కోడ్ ఒకే విధంగా ఉన్నదో లేదో సరిచూసుకొనవలెను.
  2. రెండింటి పైన బుక్‌లెట్ కోడ్ ఒకే విధంగా ఉన్నప్పుడు మాత్రమే జవాబులు గుర్తించడం ప్రారంభించవలెను.
  3. అభ్యర్థి ఫోటో అటెండెన్స్ షీట్‌లో సంతకం చేయునప్పుడు కూడా బుక్లెట్ కోడ్ సరిపోలినదో లేదో సరి చూసుకుని అప్పుడు అభ్యర్థి అందులో సంతకం చేయవలెను.

- పరీక్ష పూర్తి అయిన పిదప అభ్యర్థులు ఒరిజినల్ ఓఎంఆర్ నుండి దాని వెనుక ఉన్న అభ్యర్థి కాపీని అతి జాగ్రత్తగా వేరుపరచి ఒరిజినల్ ఓఎంఆర్‌ను ఇన్విజిలేటరుకు అందజేసి అభ్యర్థి కాపీని అభ్యర్థి తీసుకెళ్లవలెను.

- ఒరిజినల్ ఓఎంఆర్ నుండి అభ్యర్థి కాపీని వేరు చేసే క్రమంలో ఒరిజినల్ ఓఎంఆర్‌కు ఎటువంటి నష్టం జరగకుండా చూడవలెను. లేని యెడల ఓఎంఆర్ స్కాన్ చేసే సమయంలో స్కానింగ్ యంత్రం సమాధానములను గుర్తించలేకపోవడం వల్ల అభ్యర్థి నష్టపోయే ప్రమాదం ఉంది.
- అభ్యర్థులు ప్రతి ప్రశ్నకు దానికి సంబంధించిన సరైన సమాధానంను నిర్ధారించుకున్న తరువాత సమాధానమునకు సంబంధించిన ఒకే ఒక వృత్తమును పూర్తిగా బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో మాత్రమే నింపవలెను.
- రెండు లేదా అంతకన్నా ఎక్కువ వృత్తములను నింపిన యెడల ఆ సమాధానము చెల్లదు.
- ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే క్రమంలో జరిగిన తప్పులు సరిదిద్దుకొనవలసి ఉన్న యెడల తగిన ఆధారాలతో పరీక్ష కేంద్రమునకు సంబంధించిన చీఫ్ సూపరింటెండెంటును కలిసి సెంటర్ నామినల్ రోల్ నందు ఆ దిద్దుబాట్లను చేయించుకొనవలెను.
- అభ్యర్థికి ఇచ్చిన పరీక్షాపత్రమును పరీక్ష పూర్తయిన తరువాత అభ్యర్థి తీసుకువెళ్లవచ్చును.

కన్వీనర్
**RGUKT CET-21**